ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 23-05-2025
పేజీలు : 7

# చత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో చింతగట్టు వాసి వివేక్ మృతి

**హసన్‌పర్తి,మే-22(ప్రజాజ్యోతి):**



చత్తీస్‌గడ్‌లో ఇటీవల పోలీసులుకు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎదురు కాల్పుల్లో అతనితోపాటు మరో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎదురుకాల్పుల్లో హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టుకు చెందిన బుర్ర రాకేష్ అలియాస్ వివేక్ మృతి చెందినట్లు అక్కడి పోలీసులు నిర్ధారించారు. రాకేష్ మావోయిస్టు పార్టీలో కీలకంగా కంప్యూటర్ ఆపరేటర్ గా సేవలందించే వాడని విశ్వసనీయ సమాచారం.

## ఈటలకు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



4 లో..

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ
- ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా వరంగల్ తో సహా దేశవ్యాప్తంగా 103 రైల్వేస్టేషన్ల ప్రారంభం



**వరంగల్ సిటీ, మే22(ప్రజాజ్యోతి):**
భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికనీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు.

మిగతా 7లో...



# భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు

- సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ
- శివనామ స్మరణతో మార్మోగుతున్న కాళేశ్వర క్షేత్రం

2 లో..

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి):**
సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఘనంగా కొనసాగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున కాలేశ్వర క్షేత్రానికి పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరించారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నరు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు.



## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**

నర్సంపేట, ప్రజాజ్యోతిః



రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి ఎనిమిది దుక్కటి ఎడ్లు మృతి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కోరిపల్లి లింగారావు, మేసినేని లక్ష్మాకర్ రావు, పిడుగు శ్రీనివాస్, పిన్నింటి ప్రభాకర్ రావు,కొరుపెల్లి ప్రవీణ్ రావు, కొరిపెల్లి తిరుపతిరావు, వేసినేని సంపత్ రావు, బొమ్మపూర్ గ్రామానికి చెందిన కోడెల చంద్రయ్యలకు చెందిన ఎనిమిది దుక్కటి ఎడ్లు గురువారం ఉదయం బొమ్మాపూర్ శివారులోని వంట చేలలో విద్యుత్ ఘాతానికి బలై మరణించాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వైర్లు కిందికి ఉండడంతో తమ ఆరు లక్షల విలువచేసే దుక్కిటి ఎడ్లు మరణించాయని రైతులు లబోదిబోమంటున్నారు. వెంటనే ప్రభుత్వం తమకు సహాయం అందించాలని కోరుతున్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి జీఎం



**భూపాలపల్లి రూరల్, మే22 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఎంఎల్ సి ప్రొఫెసర్ కోదండరామ్ ను స్థానిక మంజూర్ నగర్ ఆఫీసర్స్ క్లబ్ లో భూపాలపల్లి సింగరేణి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సింగరేణి ఏరియా క్లబ్బులో వివాహానికి కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక జీయం రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఇరువురూ కొంతసేపు సింగరేణి ప్రస్తుత స్థితి గతులను గురించి చర్చించారు. రాబోయే కాలంలో భూపాలపల్లి సింగరేణి ఏరియాలో తీసుకొనే అభివృద్ధి కార్యక్రమాల గురించి జియం ప్రొఫెసర్ కోదండ రామ్ కు వివరించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**



**బయ్యారం, మే 22. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డినీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీషా,అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులందరూ జగ్గుతండా, బయ్యారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యానని అన్నారు.మంత్రి నీ కలిసిన స్థానిక రైతులు బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని కోరారు.అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శిస్తానని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,వేల్పుల శ్రీనివాస్, తిరుమలచంద్రారెడ్డి, చెరుకుపల్లినాగమణి,వెంకటపతి,బానోతురాము,లక్ష్మి,రమేష్,నాగ రాజు,పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్, చెరుకుపల్లి నరసయ్య, బరిగల ఉపేందర్, రవి,వై.యస్, కొల్లా వెంకటేశ్వర్లు, పుసులూరి మాధవరావు, చల్లగుల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బా సలీ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి మే 22 ప్రజాజ్యోతిః**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గురువారంఎండీ మైబెల్లి కుమారుడు ఎండీ అబ్బాసల్లి (ట్రాక్టర్ డ్రైవర్) ఇటీవల ప్రమాదం లో గాయపడి, చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక పథకాలు

**- యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి.కమలాకర్**




**నర్సంపేట, ప్రజాజ్యోతిః**
వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణ పథకాలు అందజేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి. కమలాకర్ తెలిపారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని "అగ్రికల్చర్ రైజ్" పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి మిల్లులు, తడి మరియు పొడి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, గ్రేడింగ్, ప్యాకింగ్ మరియు ఇతర వ్యవసాయ ఆధారిత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటుతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయబోతున్నది. ఈ నేపథ్యంలో నర్సంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ జీ బాలాజీ ఆధ్వర్యంలో మిల్లర్ల సంఘు భాద్యుల తో, వర్తక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ "వ్యవసాయ రంగానికి విలువ జోడించే పరిశ్రమల ప్రోత్సాహంతో రైతులకు మెరుగైన ధరలూ, ఉపాధి అవకాశాలూ అందుతాయన్నారు. ఈ క్రమంలోనే రుణాల ప్రక్రియను వేగవంతం చేసి, సులభంగా రుణాలు అందుబాటులోకి తెస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ గంటి. కమలాకర్, డిప్యూటీ రీజినల్ హెడ్ మహేష్, బ్రాంచ్ మేనేజర్ జీ.బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ శుశాంత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్, ఇరుకు కొటేశ్వర్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు దాసరి నర్సింహ రెడ్డి,బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు

**- సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ - శివనామ స్మరణతో మార్మోగుతున్న కాళేశ్వర క్షేత్రం**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి):** సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఘనంగా కొనసాగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున కాలేశ్వర క్షేత్రానికి పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరించారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నరు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు.పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.



# సిద్దాపురంలో హమాలి యూనియన్(సిఐటియు) కమిటీ ఎన్నిక




**హసన్ పర్తి, మే-22(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం సిద్దాపురం గ్రామంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు గ్రామ కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. హమాలీలు పనిచేసే ఎగుమతి దిగుమతుల సందర్భంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా వీరి సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన అన్నారు. ఇందిరమ్మ పథకం కింద వీరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. 50 వయసు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని అశోక్ పిలుపునిచ్చారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా చీకటి జయశంకర్, ఉపాధ్యక్షుడు ముస్కు రజిని కుమా కుమార్, ప్రధాన కార్యదర్శి బొక్క రవి, కోశాధికారి గా బొక్క చిరంజీవి, ఆర్గనైజర్లుగా జనగాన%శీ% కిరణ్, గొనుడు శివ, ఎగ్జిక్యూటి నెంబర్లు బొక్క రవి, సుమన్ రాజు, శ్రీకాంత్, సతీష్, చిరంజీవి, దేవేందర్, రాజు, నాగరాజు, అనిల్, అబ్బాస్, నాగరాజ్, రాకేష్,ప్రభాకర్, రమేష్,పెద్ద రమేష్, బొక్కబొబ్బిలి,చిరంజీవి, రమేష్,చిరంజీవి దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వినియోగదారులు ధరల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**వరంగల్ సిటీ, మే 22 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ లీగల్ మెట్రాలజీ వారోత్సవాల్లో భాగంగా వినియోగదారుల మండలి మరియు లీగల్ మెట్రాలజీ శాఖ సంయుక్తంగా గురువారం నగరంలో వినియోగదారులకు అవగాహన కల్పించారు.




వరంగల్ లోని భారత్ గ్యాస్ కంపెనీ, పెట్రోల్ బంక్ లు, ఎలక్ట్రిక్ షాపుల్లో జరిగిన చైతన్య కార్యక్రమాల్లో జిల్లా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ అజీజ్ పాల్గొని మాట్లాడుతూ వివిధ వ్యాపారాల్లో లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 నిబంధనలను తప్పనిసరి పాటించాలని, వంటగ్యాస్ సిలిండర్ 14.2 బరువు సరిచూసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో లీగల్ మెట్రాలజీ ముద్ర ఉన్న కొలతలతో పెట్రోల్ సరి చూసుకోవాలని అన్నారు. ఎలక్ట్రిక్ షాపుల్లో నకిలీ ఎలక్ట్రిక్ వైర్లు, మీటర్లు, ఎలక్ట్రిక్ పొయ్యిలు, బల్బులు కొనుగోలు పట్ల వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్ పెక్టర్ అజీజ్ వివరించారు. అనంతరం వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ వంటగ్యాస్ వ్యాపారాల్లో వినియోగదారులకు అవగాహన లేని కారణంగా ధరలు, తూకంలో మోసపోతున్నారని, 5 కిలోల గ్యాస్ కు రు.593/-, 14.2 కిలోలకు రు. 924/- 19 కిలోలకు రు. 2012/- ధరలు తెలియక ఎక్కువ ధరలు చెల్లించి మోసపోతున్నారని అన్నారు. ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులకు బి.ఐ.యస్. ముద్రలు ఉన్న వాటినే కొనుగోలు చేయాలని తెలిపారు. కాని వరంగల్ జిల్లాలో 90శాతం బిఐయస్ లేని వస్తువులు అమ్మకం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వినియోగదారుల రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ బంకుల్లో లీగల్ మెట్ట్రాలజీ శాఖ నిరంతరం తనిఖీలు అవసరమని అన్నారు. నగరంలోని అనేక బంకులు బినామీ పేర్లతో నడుస్తున్నాయని, వినియోగదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శులు రావుల రంజిత్ కుమార్, నల్లా రాజేందర్, హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగరాజు సతీష్, శ్రీ రామోజు శ్రీనివాస్, నగర కార్యదర్శి దామెర శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

**వరంగల్ సిటీ, మే 22 (ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముతినేని రామమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు వెలిదే ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ మరియు హనుమాన్ భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు గంగు దేవేందర్, స్థానిక పెద్దలు బజ్జూరి మోహన్ రావు, అంకాల శ్రీనివాస్, నరేష్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, వనం బాబురావు, గుండు శివ, కొందోజు రాజేందర్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యుత్ ఘాతంతో మూడు పాడి గేదలు మృత్యువాత



**హసన్ పర్తి, మే -22( ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం సీతా నాగారం గ్రామంలో విద్యుత్ ఘాతంతో మూడు పాడి గేదెలు మృతి చెందడం జరిగింది. ఇందులో దావ తిరుపతి కి చెందిన రెండు పాడి గేదెలు మరియు బోయిన సుమన్ కు చెందిన ఒక గేదే మృతి చెందాయి. ఇటీవల గాలి దుమారం వల్ల కరెంటు స్తంభాలు కుంగిపోవడం వల్ల కరెంటు వైర్లు క్రింద పడడంతో విద్యుత్ సరఫరా కొనసాగడం వల్ల ఈ సంఘటన చోటుచేసుకుంది. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజని కుమార్ ఆధ్వర్యంలో అధికారులకు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులు మరియు పశువైద్యాధికారులు కూడా స్పందించి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించడం జరిగింది.

# రైతును చితకబాదిన ఎస్ఐ.. న్యాయం కోసం ఏసిపి కి ఫిర్యాదు చేసిన బాధితుడు

**పర్వతగిరి,మే 22 (ప్రజాజ్యోతి):**
ఓ రైతు ఎస్ఐ నన్ను కొట్టాడని మామునూరు ఏసిపి కి ఫిర్యాదు చేసిన సంఘటన వరంగల్ జిల్లా లో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే.. పర్వతగిరి మండలం ఏనుగల్ రెవెన్యూ గ్రామం గుగులోత్ తండా గ్రామ పరిధిలోని మూడు తండాకు చెందిన బాధితుడు మూడు శంకర్ గురువారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ 2005 సంవత్సరంలో మా గ్రామానికి చెందిన మూడు ఫుల్ సింగ్, మూడు రాజు అనేవారు ఎకరం నర భూమి అమ్మగా కష్టపడి కొనుగోలు చేసి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో పాసుబుక్ లో నమోదు చేసుకున్నానని, అలాగే తెలంగాణ రాష్ట్ర పాస్ బుక్ లో కూడా నమోదు చేసుకొని నాటినుండి నేటి వరకు కబ్జాలో ఉంటూ కాస్తు చేసుకుంటూ రైతుబంధు పొందుతున్నానని, కానీ నాకు భూమి అమ్మిన మూడు ఫుల్ సింగ్, మూడు రాజు అనేవారు పర్వతగిరి పోలీస్ స్టేషన్లో నాపై ఫిర్యాదు చేశారని, బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్కు రావాలని కానిస్టేబుల్ చెప్పగా నాతోపాటు మరొక ఇద్దరు పెద్ద మనుషులను తీసుకొని బుధవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్కు వచ్చానని చెప్పాడు. ఫుల్ సింగ్, రాజులకు దారి ఇవ్వాలని పర్వతగిరి ఎస్సై నాపై బెదిరింపులకు గురి చేశారని, ఎస్ఐ సారు నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి, మీరు పరిశీలించండి, వారి దగ్గర ఏమున్నాయో చూపించమని అడగాలని, మీరు బెదిరిస్తే నేను కష్టపడి కొన్న నా భూమిని వదులుకోనని చెప్పిన వెంటనే కోపంతో నా పెద్దమనుషుల ముందే నన్ను గట్టిగా చెంపలపై ఇష్టం ఉన్నట్లు కొట్టాడని, అంతటితో ఆగకుండా నన్ను గల్లా పట్టుకుని ఈడ్చుకుంటూ తన రూమ్ కి తీసుకెళ్లి, బూటు కాళ్లతో ఇష్టం ఉన్నట్టు తన్నుతూ మొద్దు ఎక్కించి కాలు విరిగే విధంగా తన్నాడని చెప్పాడు. ఆ సమయంలో నా కళ్ళకు చీకటి వచ్చి పడిపోయానని మధ్యాహ్నం 3 గంటలకు కొట్టిన నన్ను, రాత్రి 8 గంటల తర్వాత వదిలి వేశారని, ఆ సమయంలో ప్రత్యేక ఆటో తీసుకుని వరంగల్ ఎంజీఎం దవఖానకు వెళ్లానని, అక్కడ





ప్రథమ చికిత్స, ఎక్స్రే తీశారని, సరైన వైద్యం అందించి, కాలుకు కూడా కట్టు కట్టారని, పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై పై ఫిర్యాదు చేయుటకు వచ్చానని, అనంతరం మామునూరు ఏసిపి, వరంగల్ సిపి లకి కూడా ఫిర్యాదు చేసానని చెప్పాడు. ఎస్సై నన్ను ఎందుకు కొట్టాడో నేను చేసిన తప్పు ఏమిటో తెలుపాలని, నిందితులకు భరోసా కల్పిస్తూ, అన్యాయంగా అక్రమంగా కొట్టిన ఎస్.ఐపై చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశాడు. అనంతరం భూమి కొనుగోలు పత్రాన్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాస్ పుస్తకాన్ని, తెలంగాణ ప్రభుత్వ పాస్ పుస్తకాన్ని, ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందిన మెడికల్ రిపోర్టును మూడు శంకర్ మీడియాకు విడుదల చేశాడు. **నేను ప్రత్యక్షంగా చూశాను మూడు ఉమ్లః**మూడు శంకర్ పై ఫిర్యాదు చేసిన విషయం గురించి పర్వతగిరి పోలీస్ స్టేషన్కు బాధితుడు మూడు శంకర్ తో పాటు మూడు ఉమ్ల అనే నేను కూడా వచ్చాను. ఎస్సై రూము లోపలికి పిలిచి గట్టిగా బెదిరిస్తూ శంకర్ చంపలపై కొట్టాడు. అయినా శంకర్ వినకపోవడంతో బూట్లతో తంతు లోపలికి తీసుకెళ్లి మొద్దుకేసి కొట్టారు. కాలుపై బలంగా తన్నడంతో కాలు ప్యాచర్ అయింది అని మూడు ఉమ్ల మీడియాకు వివరించారు.

# హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**ఆలయ ప్రధాన అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి.**

**ఎల్కతుర్తి మే 22 ( ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం (శివాలయం) వల్భాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని. ఆలయ అర్చకులు మాట్లాడుతూ. హనుమాన్ విరమణ అనేది ఒక ప్రత్యేకమైన పద్ధతి ఇది భక్తులు హనుమంతుడిని ఆరాధించేందుకు ఉపయోగిస్తారు ఇది ప్రధానంగా భక్తి నమ్మకం ఆధ్యాత్మిక అనుభవం పై ఆధారపడి ఉంటుంది హనుమాన్ మాల ధరించడం ప్రత్యేక మంత్రాలను పఠించడం అనుమంతుడిని ధ్యానించడం ద్వారా ఈ విరమణను సాధించవచ్చు ప్రత్యేకమైన పూజ విధానం ఇది హనుమంతుడిని ఆరాధించడానికి ఆయన అనుగ్రహం పొందడానికి ఉపయోగిస్తారు సాధారణంగా హనుమాన్ చాలీసా లేదా ఇతర భక్తి గీతాలతో కూడి ఉంటుంది ఈ పూజలో హనుమంతుడిని స్తుతించడానికి ఆయనకు నమస్కారము చేయడానికి వివిధ రకాల మంత్రాలు శ్లోకాలు




స్వామివారికి రుద్రాభిషేక కార్యక్రమాలు ఆంజనేయ స్వామి అభిషేక కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంజి భావనారుషి, కొడం రమేష్, ఆడెపు కాపీవర్ధన్,మల్లయ్య, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈటల కు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు

**శాయంపేట మే 22 ప్రజా జ్యోతి:**
ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభించిన వరంగల్ రైల్వే స్టేషన్ ఓపెనింగ్ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్తున్న క్రమంలో శాయంపేట బీజేపీ మండల పార్టీ నాయకులు మాంధారిపేట స్టేజి వద్ద తనకి స్వాగతం పలికి పూల గుచ్చం అందించి శాలువతో సత్కరించారు.

కాసేపు ఈటల కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజ్, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ కోడెపాక స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,యువ మోర్చా జిల్లా కార్యదర్శి లాడే శివ, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, మోత్కూరి సత్యనారాయణ,మామిడి విజయ్, భూతం



తిరుపతి, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, కొప్పుల పెద్దమ్మతల్లి గుడి చైర్మన్, మూడేళ్ల పైడి, ముదిరాజ్ కుల పెద్దమనిషి దేవు పైడి, తేనేటి రామకృష్ణ, కుక్కల మహేష్, పోల్ మహేందర్, కుక్కల రమేషు, నిమ్మల రాజకుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు భాషని నవీన్, కన్నెబోయిన రమేష్, మంద మధు, బత్తుల రాజేష్, చెక్క దినేష్, నూనె వెంకటేష్, యువమోర్చా నాయకులు మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లలో తేలుతున్న అంగన్వాడీ కోడిగుడ్లు

**భీమదేవరపల్లి మే 22 ప్రజా జ్యోతి**



రాష్ట్ర ప్రభుత్వం బాలింతలు, అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహార రూపంలో ఇచ్చే కోడిగుడ్లు నీళ్లపై తేలుతున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితులకు కథనం ప్రకారంమండలం లోని మల్లారంలో గ్రామంలో ఓ యువతి లబ్ధిదారులకు ఇచ్చే అంగన్వాడీ కోడిగుడ్లను తీసుకువచ్చి నీళ్లలో వేసింది. అవి మొత్తం నీళ్లలో పైకితేలి ఆశ్చర్యానికి గురి చేశాయి. పాడైన కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కోడిగుడ్ల పంపిణీ చేసే కాంట్రాక్టర్ పై అధికారులు తగిన చర్య తీసుకోవాలని కోరారు.

# ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలను తనిఖీ చేసిన సీఐ పులి రమేష్



**ఎల్కతుర్తి మే 22 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రోజున ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆద్వర్యంలో మండలంలోని పలు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలను ఆకస్మిక్రంగా తనిఖీ చేశారు.దామెర లోని లక్ష్మి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్,ఎల్కతుర్తి లోని రాజరాజేశ్వర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు గానీ, కాలం చెల్లిన విత్తనాలు గానీ రైతులకు అమ్మకూడదని స్టాక్కు సంబంధించిన రికార్డులు సరిగా చూసుకోవాలని, రైతులకు ఇచ్చునప్పుడు రషీదులు ఇవ్వాలని, ధరలకు సంబంధించిన ధరల పట్టిక ప్రతి రోజు అందరికీ కనిపించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలియజేసారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రాయించినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎ ఈ ఒ పున్నం చందర్, ఎ ఒ రాజ్ కుమార్ పాల్గొన్నారు.




# రాజేందర్ కుటుంబానికి గ్రామపంచాయతీ ఉద్యోగుల ఆర్థికసాయం



**హసన్పర్తి, మే-22(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం సీతానాగారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు దావ రాజేందర్ ఇటీవల వడదెబ్బతో మరణించాడు.రాజేందర్ కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ ఉద్యోగుల పక్షాన గురువారం పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు రాజేందర్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర నాయకులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్,జిల్లా అధ్యక్షులు తగరం శివ,హసన్ పర్తి మండల కార్యదర్శి కుక్కముడి నరేష్,మాజీ సర్పంచ్ దావ రవి,మధు,ఎలుకటి చుక్కయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగులు ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఖూనీ చేస్తున్న పాలకవర్గాలు

**-కుల మతోన్మాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ..**

**-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు..**



**ఎల్కతుర్తి మే 22 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు ఈ విధంగా మాట్లాడారు.. తెలుగు రాష్ట్రాలలో అత్యంత పైశాచికత్వంగా అమానవీయంగా దళితులపై వరుసగా జరుగుతున్న కుల మతోన్మాద దాడులకు కారణం ప్రభుత్వాలు చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించకపోవడమేనని అన్నారు నిర్మల్ జిల్లాలో బోరేగాం గ్రామంలో చట్టాన్ని అతిక్రమించి కుల వివక్షతతో దళిత మహిళలపై కొంతమంది దుండగులు విచక్షణ రహితంగా దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తూ చట్టాలను నిర్వీర్యం చేస్తూ దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.తిరుపతిలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై కులం పేరుతో దూషిస్తూ హాకీ స్టిక్ రాడ్లతో అమానుషంగా దాడి చేసి మూత్రం తాగించడం అత్యంత హేయమైన చర్య పశువుల కంటే హీనంగా ప్రవర్తించిన కుల ఉన్మాదులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తూ మానవత్వాన్ని మరిచిపోయి బాధితున్నే బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయడం అత్యంత అమానవీయ చర్య భారత రాజ్యాంగం చట్టం ప్రకారం దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి తగిన శిక్ష పడేలా చేయాలన్నారు మానవ హక్కులను దళిత హక్కులను అణిచివేస్తూ తెలుగు రాష్ట్రాలలో వరుసగా జరుగుతున్న సంఘటనలకు కారణం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు దళిత సమాజం ఐక్యంగా ఉండి రాజకీయ చైతన్యంతో ఉద్యమించినప్పుడే మన దళిత హక్కులను మనం రక్షించుకోగలుగుతాము భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న అగ్రవర్ణ నాయకత్వం పాలకవర్గంలో ఉండడం వల్ల రాజ్యాంగం కల్పించిన సర్వ హక్కుల్ని రక్షణ చట్టాలను అమలు చేయలేక ఎస్సీ ఎస్టీలను అణిచివేస్తున్నారు దళిత సమాజం మేల్కొని ఐక్యంగా పోరాటం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టాలని తద్వారా మనల్ని మనం రక్షించుకోగలుగుతామని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌కు సెలెక్ట్ అయిన ఎన్‌సిసి విద్యార్థినిలు



**వరంగల్ సిటీ, మే 22 (ప్రజాజ్యోతి):** నగరంలోని ములుగు రోడ్డులో గల లాల్ బహదూర్ (ఎల్ బి) కళాశాలలో ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ నుండి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న కంబ్యాండ్ అనువల్ ట్రైనింగ్ క్యాంపుకు నలుగురు క్యాడేట్స్ వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శివాని ఆర్ ఏ, హాస్య బేగం, శివరాత్రి రశ్మిత, ఎస్ మనుష సెలెక్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ పది రోజుల ఉమ్మడి ఖమ్మం వరంగల్ స్థాయిలో జరిగే క్యాంపులో ఫైరింగ్ లో సెలెక్ట్ అయితే రాష్ట్రస్థాయికి వెళ్తారని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో గతంలో వరంగల్లో జరిగిన క్యాంపులో ప్రతిభ ఆధారంగా వీరు ఎంపిక అయ్యారని, సైనిక క్యాంపులో ప్రతిభ కనబరిస్తే జాతీయ స్థాయి వరకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కఠోరమైన శిక్షణ పద్ధతుల ద్వారా టి ఎస్ సి కె సెలెక్ట్ చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 30 వరకు ఈ క్యాంపు కొనసాగుతుందని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, బి సాయి గణేష్, ఎండి సోహెల్ క్యాడేట్స్ పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలోహనుమాన్ జయంతి వేడుకలు

**-మహాన్న వితరణ కార్యక్రమం...**



**ఖానాపురం మండలం మే 22 ( ప్రజా జ్యోతి ):** హనుమాన్ జయంతి సందర్భంగాహనుమాన్ పరపతి సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు, మహా అన్నదాన కార్యక్రమం.ఖానాపూర్ మండలం లోని అశోకనగర్ గ్రామం లో శ్రీశ్రీ కోదండ రామాలయం లొ హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షుడు కోదాటి దేవేందర్ రావు అధ్యక్షతనలో హనుమాన్ సంఘం సభ్యులు, మాలధారణ స్వాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హనుమాన్ స్వాముల ఇరుముడులతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా ఆలయంలో పండుగా వాతావరణం నెలకొన్నది. మహాన్నదానం కార్యక్రమం లొ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేచారు.ఈ కార్యక్రమం లొ పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు కల్లెపు వెంకటనారాయణ, కార్యదర్శి అల్వాల రమేష్, కోశాధికారి కూస మునేందర్, కార్యవర్గ సభ్యులు మన్నూరి లక్ష్మీనారాయణ, ఇరుకు వీరన్న, కొట్టెం నరసయ్య,రామ సహాయం ఉపేందర్ రెడ్డి, పెనుక వెంకన్న, గురు స్వాములు వడ్లకొండ ఎంకన్న, బానోతు బద్రు, స్వాములు వాసం కృష్ణ, సింగిరెడ్డి రాజు, వెనుక నిరంజన్, మోకాళ్ళ సందీప్,జింకల తరుణ్ కుమార్, కూస రాజు, రామాలయం కమిటీ చైర్మన్ జినుకల సురేష్, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మే-22(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం భీమారాం ప్రాంతానికి చెందిన సంగాల ప్రణీత్ కుమార్ -నిషిత ల వివాహ మహోత్సవం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా అర్బన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, రాష్ట్ర యూత్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు తూర్పాటి సులోచన- సారయ్య, జన్ను శీభరాణి - అనిల్ కుమార్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



**బయ్యారం మే 22 గౌతమ్ న్యూస్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పెద్ద గుట్ట, దగ్గర్లో విద్యుత్ వైర్లు తెగిపడి పాడి ఆవు మృతి చెందిన ఘటనలు గురువారం చోటుచేసుకుంది. బుధవారం రాత్రి ఈదురు గాలులకు, విరుచుకుపడటంతో పంట పొలాల్లో విద్యుత్ తీగలు నేలపై పడిపోవటంతో జగ్గు తండకు చెందిన వాంకుడోత్ గణేష్ రైతు కు చెందిన పాడి ఆవు కరెంట్ షాక్ గురై మృత్యువాత పడింది . ఈ ఘటనపై బాధితుడు వ్యవసాయం నాగలి దున్ని ఆవు అని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు లక్ష రూపాయలు పైగా ఉంటుందని రైతు గణేష్ తెలిపారు. మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# పేద విద్యార్థినికి స్టడీ మెటీరియల్ అందజేత




**వరంగల్ సిటీ, మే22 (ప్రజాజ్యోతి):** నగరంలోని కీర్తి నగర్ కు చెందిన నిరుపేద విద్యార్థిని పసునూటి హరిణికి సనాతన హిందూ సేవా సమితి వారు చేయూత అందించారు. గురువారం తమ 67వ సేవా కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి చదువుతున్న హరిణికి గ్రూప్ నుండి పుస్తకాలు, బ్యాగ్, ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు అంచూరి వేణు గోపాల్, గ్రూప్ సభ్యులు వైట్ల నాగరాజు, మేకల శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులపై కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**

**వరంగల్ సిటీ, మే 22 (ప్రజాజ్యోతి):**
జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు హెచ్చరించారు. గురువారం నెక్కొండ మండలంలోని ప్రైవేట్ దవాఖానలు ఉపేంద్ర హాస్పిటల్, రోహిణి ఆసుపత్రి, రుద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్, లావణ్య లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ క్లినిక్కులు, పాలీ క్లినిక్కులు, ఆసుపత్రులు నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగాసమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పాలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, కంటి క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ, సీజ్ చేయటము మరియు అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, హాస్పిటల్ మరియు ఆయుష్ సెంటర్లను కూడా తనిఖీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును. ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందులు నిల్వ ఉంచుకోరాదని ఆదేశించారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ఎంజిఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే ప్రాక్టీస్ కానీ హాస్పిటల్ లో పని చేయటం కానీ చేసుకోవాలని తెలిపారు. చాలా మంది విదేశీ వైద్యులు ఎఫ్ఎంజిఈ పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్ లో పని చేస్తున్నారని మరియు ప్రాక్టీస్ కూడా చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని మా ప్రత్యేక బృందాల తనిఖీలలో వైద్యులు పాస్ కాకుండా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా పని చేస్తున్నటైతే ఆ హాస్పిటల్స్ యాజమాన్యం పై, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వైద్యుడు కూడా ప్రిస్క్రిప్షన్ లెజిబుల్గాగా మాత్రమే రాయాలని కోరారు. ప్రతి క్లినిక్, పాలీక్లినిక్, నర్సింగ్ హెూమ్, హాస్పిటల్ మరియు ఆయుష్ క్లినికల్, పాలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి



వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి హాస్పిటల్, నర్సింగ్ హెూమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్టు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసూతి శస్త్రచికిత్సల శాతం ఎక్కువగా ఉంది. కాబట్టి తప్పనిసరిగా ఇండికేషన్ ఉన్న కేసులకు మాత్రమే సి-సెక్షన్ కాన్పులు చేయాలి. అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు ఆడిట్ చేసి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటారు. మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంటిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబంధనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చేసిన అబార్షన్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు.మా ప్రత్యేక తనిఖీ బృందాలు గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రులో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. నోటిఫైడ్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనిఖీ చేస్తుంటాయని, తనిఖీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు రేట్స్ టేబుల్ చూపించవలెనని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబ శివ రావు మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను నేటి నుండి అమలు చేస్తామని ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, స్థానిక వైద్యాధికారి సుమన్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, అరుణ పి హెచ్ ఎన్, వరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు, సిసి నాగరాజు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసిన రాజభద్రయ్య

**హసన్ పర్తి,మే-22(ప్రజాజ్యోతి):**
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య గురువారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో గత 30సంవత్సరాల నుండి క్రీయాశీల రాజకీయాల్లో పనిచేస్తున్నందుకు రాజభద్రయ్యను జగ్గారెడ్డి ప్రశంసించారు. తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని రాజభద్రయ్య జగ్గారెడ్డిని కోరగా తప్పక నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన వారికి,ఎన్నికల సమయంలో పదవులను త్యాగం చేసిన వారికి కాంగ్రెస్ అదీష్టానం, ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి తప్పక తగిన పదవి ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల మణిదీప్,కొండల్ రెడ్డి, దేవేందర్, కిరణ్ సాయి, శివ,బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కేజీవీబీలలో కిచెన్ గార్డెన్ ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన నిర్మాణ్ సంస్థ

**అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 22 (ప్రజాజ్యోతి) :**
ఆర్గానిక్ ఉత్పత్తుల పట్ల అవగాహనను కల్పించడం తో పాటు, క్షేత్ర స్థాయిలో పండించిన పంట దిగుబడిని ఆహారంగా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి రాబోయే తరాన్ని ఆరోగ్యకరమైన తరంగా అభివృద్ధి చేసే సదుద్దేశంతో నిర్మాణ్ సంస్థ ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగలఘన్పూర్ కేజిబీవీ లలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయనున్న నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లను ఛాంబర్ లలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నిర్మాణ్ సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి లభిస్తుందని, మరిన్ని కిచెన్ గార్డెన్స్ తో పాటుగా పర్యావరణ పరిరక్షక ప్రాజెక్టు లతో ముందుకు రావాలని కోరారు. జనగామ వంటి క్రొత్త జిల్లాకు సంస్థ సేవలు ఎంతగానో అవసరమని, సంస్థలోని పర్యావరణ పరిరక్షణ శాఖ తో పాటు ఇతర ఉత్పత్తి రంగాల, ఉపాధి అవకాశాల మెరుగుకు తోడ్పడే శాఖల సేవలను విస్తరించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు కు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజీబీవీ ప్రధానోపాధ్యాయుల ద్వారా అందేలా చూడాలని జీసిడిఓ కు తెలియజేసారు. అలాగే ఏర్పాటు పనులను పరిశీలించాల్సిందిగా డిఈఓ, జీసిడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో కలెక్టరెట్ ఏఓ మన్సూర్, జిసిడిఓ గౌసియా బేగమ్, సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్ మేనేజర్, ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.

# తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు

**పరకాల,మే 22, ప్రజా జ్యోతిః**ప్రజా ప్రభుత్వం అని చెప్పి గారడి లెక్కలు



చెబుతూ నిన్న గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రకటన చేయడం జరిగిందని నడికూడ తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు పక్కకు పెట్టి ఎమ్మెల్యేలు ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయించడం జరిగింది. ఆ నిధులను గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా ఎమ్మెల్యే నిధులను విడుదల చేసి వాటిని గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేసినవని గొప్పలు తప్ప పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ ఎఫ్ సి, ఎఫ్ ఎఫ్ సి, సి డి పి నిధులతో ప్రజల త్రాగునీరు అవసరాల కోసం పైపులైన్లు, స్మశాన వాటిక రైతు వేదిక బోర్లు మరియు టాయిలెట్స్ కరెంట్ పోల్స్ గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం సి డి పి నిధులు కేటాయించడం జరిగిందని గ్రామాల్లో ఉన్న పాఠశాలలు అభివృద్ధిలో భాగంగా మన ఊరు మన బడి నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కొత్త తరగతి గదులే గాని డైనింగ్ హాల్ వాటర్ సప్లై ఎలక్ట్రిషన్ పనులు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 నెలల నుండి మా బిల్లులు ఇవ్వకుండా గ్రామాలను పట్టించుకోకుండా బిల్లులు అడగపోతే ఆ ప్రభుత్వంలో చేసి మేము ఇవ్వమని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని , బిల్లులు ఇప్పటివరకు ఇవ్వలేదు కానీ నిన్న మేము గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు ఎస్ డి ఎఫ్ రిలీజ్ చేసి గొప్పలు తప్ప మాజీ సర్పంచ్లకు ఏం న్యాయం చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో పిచ్చికుక్క స్వైర విహారం

### 9 మంది మీద దాడి చేసిన పిచ్చి కుక్క..



ఎల్కతుర్తి మే 22 (ప్రజా జ్యోతి):ఎల్కతుర్తి మండల కేంద్రం లో పిచ్చికుక్క స్వైర విహారము తొమ్మిది మంది ని కరిచిన కుక్క.గ్రామస్తులు అప్రమత్తం గా ఉండాలని చాటింపు వేయిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి. పిచ్చి కుక్క దాడిలో గ్రామానికి చెందిన బొజ్జ బ్లెసీనా, అంబాల రాజనర్సు, తంగెళ్లపల్లి ప్రమీల, ఇసంపల్లి ఐలయ్య, మహ్మద్ యాకూబీ, రోషన్ కుమార్, జంగం గణేష్, గోరంటాల రాజమ్మ, మరో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్ కు తరలించారు.కుక్క కోసం గాలింపు చేపట్టిన పంచాయతీ సిబ్బంది.ప్రజలు అప్రమత్తం గా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కుక్కను చంపిన గ్రామస్తులు

## కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని మేయర్, కమిషనర్,ఎమ్మెల్యే లు పర్యటన



**హసన్ పర్తి, మే-22(ప్రజాజ్యోతి):**
వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్న ఎమ్మెల్యే నాగరాజు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ నాలా పోచమ్మ గుడి ప్రాంతం గోపాల్ పూర్ చెరువు తో పాటు 55 వ డివిజన్ పరిధిలోని నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో నాలాల్లో చేపట్టనున్న పూడికతీత ప్రక్రియను పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూవర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని నాలాలలో పూడిక తొలగింపు ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని జవహర్ నగర్ పోచమ్మ గుడి ప్రాంతంలో గల నాలాపై భాగం లో ఫుట్ ఓవర్ బ్రీడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆ ప్రాంతం లో జంగిల్ క్లియరెన్స్ చేసి చెట్లు నాటాలన్నారు. హైడ్రా తరహాలో నగరం లో వాడ్రా రానుందని తదుపరి ఎఫ్ టి ఎల్ జోన్ లోని ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ తరపున డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందని స్థానికుల కోరిక మేరకు అనంతరం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు...55 వ డివిజన్ నక్షత్ర కాలనీ లో పర్యటించే క్రమం లో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ ల దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాదులు ఐక్యం గా ఉండాలని వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ
- ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా వరంగల్ తో సహా దేశవ్యాప్తంగా 103 రైల్వేస్టేషన్ల ప్రారంభం



**వరంగల్ సిటీ, మే22(ప్రజాజ్యోతి):**
భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికనీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజు మాట్లాతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే దారుణంగా ఉండేదన్నారు. ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణలో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాలలో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్, వెయిటింగ్ రూమ్స్, ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని చేయాలని కోరారు. మహానగారానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల, డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్లతో పాటు హైదరాబాద్ మహా నగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటూ, దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ లు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,ఎమ్మెల్యేలు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

